ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -163 | పేజీలు - 8 | వెల - 03/- | గురువారం18 సెప్టెంబర్ 2025



# వికసిత్ భారత్ లక్ష్యం

మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానం

పివి ఆర్థిక సంస్కరణలతో ముందడుగు

ఐటి రంగంలో భారత్ బలంగా ఉంది

సిఎం చంద్రబాబు నాయుడు



**విశాఖపట్నం,,సెప్టెంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానంలో ఉన్నట్లు ఇటీవల సర్వేలో తేలిందని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. వివిధ వ్యాపార ఆలోచనలతో యువత ముందుకొచ్చిందని అన్నారు. విశాఖలో అద్భుత వాతావరణం ఉందని, సముద్రం, అందమైన కొండలు ఉన్నాయని,మిగతాది 2లో...

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

## పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం

మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ



**భోపాల్,,సెప్టెంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు.మిగతాది 2లో...

# 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

చంద్రబాబు కృషి వల్లనేపెట్టుబడుల రాక

యూకే బిజినెస్ ఫోరమ్ కార్యక్రమంలో లోకేశ్



**లండన,సెప్టెంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూకేలో బిజినెస్ ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మిగతాది 2లో...

# జిఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతికి ఊరట



140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జిఎస్టీ

ముఖ్యంగా వ్యవసాయరంగంపై భారీ ఓదార్పు

ఉప్పులు, పప్పులు,సబ్బులవంటి ధరలు తగ్గుదల

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

**విశాఖపట్నం,,సెప్టెంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే విధంగా జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన మిగతాది 2లో...

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న టిప్పర్

ప్రమాదంలో ఏడుగురు అక్కడిక్కడే మృతి

ఘటనపై సిఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి



2లో.



# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం

నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్

ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ది చెప్పాం

**హైదరాబాద్,,సెప్టెంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం.మిగతాది 2లో...

# ఇకపై కొత్త ఈవీఎం బ్యాలెట్ పేపర్లు..

తొలిసారిగా బీహార్ ఎన్నికల్లో అమలు



2లో.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు

చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం



2లో.

# మిథున్ రెడ్డిని కస్టడీకి అప్పగించండి

పిటిషన్ దాఖలు చేసిన సిట్



**అమరావతి,సెప్టెంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఏ4, ఎంపీ మిథున్ రెడ్డిని తమ కస్టడీకి అప్పగించాలంటూ బుధవారం కోర్టులో ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో విచారించేందుకు ఎంపీ మిథున్ రెడ్డిని తమకు ఐదు రోజుల పాటు–మిగతాది 2లో...

# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు- బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. అంతకుముందు అసెంబ్లీ ముందున్న పటేల్ విగ్రహానికి కేంద్రమంత్రులు నివాళి అర్పించారు.

# వికసిత్ భారత్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

అరకు కాఫీ కూడా చాలా ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. 1991 లో పివి నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని, రెండో తరం సంస్కరణలను తాను తీసుకువచ్చానని చెప్పారు. ఎపికి చెందిన ఆర్థిక మంత్రి దేశ పురోగతిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సరైన సమయంలో సరైన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని ప్రధాని మోడీ 75 వ జన్మదిన శుభాకాంక్షలు చంద్రబాబు తెలియజేశారు. ప్రధాని మోడీ దేశానికి అతి పెద్ద ఆస్తి అని ప్రశంసించారు. గత నాయకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదని, వాజ్ పేయి హయాంలో టెలికామ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయని పేర్కొన్నారు. మౌలిక సౌకర్యాల రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, ఐటి రంగంలో భారత్ చాలా బలంగా ఉందని అన్నారు. గణితం, ఆంగ్లంలో ముందుండడం కలిసి వస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడానికి, పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కంకణం కట్టుకుని పనిచేస్తున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. ఆబిడ్డల ఆరోగ్యం ఏ విధంగా కాపాడాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు- తెలిపారు. ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో భారత్ ను 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో ఆర్థిక వ్యవస్థకు తీసుకువచ్చారని... 2047 నాటికి నెంబర్ వన్ గా తయారవుతామని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ ఫైనాన్స్ మినిస్టర్ మహిళలే అని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య సమస్యతో కుటుంబం మొత్తం మీద భారం పడుతుందని.. అందుకోసం ప్రతి కుటుంబానికీ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకు వస్తున్నామన్నారు. ఆడబిడ్డలు ఆరోగ్యం కోసం ఈ మెడికల్ క్యాంప్ ప్రారంభించామన్నారు. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీ- కోసం పని చేస్తున్నామన్నారు. విశాఖ ప్రజలు మంచి మనషులని చంద్రబాబు కితాబునిచ్చారు. వైజాగ్ సేఫెస్ట్ సిటీ- ఇన్ ఇండియా అని.. దేశంలో మంచి సిటీగా మారుతుందని పేర్కొన్నారు. మహిళలు ప్రతి రోజు ఒక అర గంట .. మన కోసం కేటాయిస్తే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఆయిల్, షుగర్, ఉప్పు తగ్గిస్తే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఆరోగ్యం కోసం రూ.20వేల కోట్ల ఖర్చు పెడుతున్నామని.. అందరికీ ఇన్సూరెన్స్ ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నామని చెప్పుకొచ్చారు. బిల్‌గేట్ ఫౌండేషన్, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో సంజీవని కార్యక్రమాన్ని ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రాబాబు నాయుడు వెల్లడించారు.

# జిఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతికి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి ఎంతో మేలు చేకూరనుందని అన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో నష్టమైనా ఫర్వాలేదని ప్రధాని మోడీ పట్టుబట్టారని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ అని అన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరిందని నిర్మలా సీతారామన్ వివరించారు. ఇప్పటికే అనేక రంగాల్లో జిఎస్టి ప్రయోజనాలు చేకూరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జిఎస్టి స్లాబులను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని అన్నారు.అన్నింటినీ కలిపి ఒకే పన్ను, నాలుగు స్లాబ్ లుగా తీసుకొచ్చిందే జిఎస్టి అని తెలియజేశారు. 2017 కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేదని, 2017 కు ముందు 65 లక్షల మంది పన్ను చెల్లించే వారని అన్నారు. ఈ 8 ఏళ్లలో పన్ను చెల్లింపు దారులు 1.51 కోట్లకు చేరారని, 2018 లో జిఎస్టి ద్వారా రూ. 7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని కొనియాడారు. 2025 లో జిఎస్టి ద్వారా రూ. 22.08 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, ప్రజలపై భారం తగ్గించేందుకే జిఎస్టి తీసుకొచ్చామని అన్నారు. వెన్న, నెయ్యి, వంటపాత్రలను 12 నుంచి 5 శాతానికి, పప్పులు, చింతపండు, ఉప్పును తెచ్చామని, హెయిర్ ఆయిల్, షాంపును 18 నుంచి 5 శాతానికి తీసుకొచ్చామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధ్యతరగతి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నామని, కారు, ఫ్రిజ్, ఎసిని 28 శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేశామని, పురుగులమందులు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను దృష్టిలో పెట్టు-కున్నామని అన్నారు. సులభమైన పన్ను విధానం తేలేని వారు ఇప్పుడు మమ్మల్ని

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న టిప్పర్**

**ప్రమాదంలో ఏడుగురు అక్కడిక్కడే మృతి**

**ఘటనపై సిఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి**

**నెల్లూరు,సెప్టెంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు మృతిచెందారు. రాంగ్ రూట్‌లో టిప్పర్ వేగంగా వచ్చి కారును ఢీకొట్టి కొద్దిదూరం లాక్కెళ్లింది. టిప్పర్ కిందకు కారు వెళ్లడంతో అందులోని మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి. కారు నెల్లూరు నుంచి కడప వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నెల్లూరు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. సంగం మండలం పెరమన వద్ద ముంబై జాతీయ రహదారిపై ఈఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఇసుక టిప్పర్ రాంగ్ రూట్‌లో వెళ్లి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. కారును ఢీకొట్టి ఆపై కొంత దూరం వరకు టిప్పర్ లాక్కెళ్లింది. దీంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. మృతుల్లో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక పాప ఉన్నట్లు- తెలుస్తోంది.సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు తాళ్లూరు రాధా పేరుపై రిజిస్ట్రేషన్ అయినట్లు- పోలీసులు గుర్తించారు. మృతులు నెల్లూరు జిల్లా కేంద్రంలోని ముత్తుకూరు గేటు- సమీపంలో గుర్రంవారివీధికి చెందినవారిగా తెలుస్తోంది. మృతుల్లో శేషం శేర(42), శేషం బాలవెంగ(40), తాళ్లూరి రాధా(38), తాళ్లూరి శ్రీనివాసులు (42), తెల్లగుండ్ల లక్ష్మి(40), తెల్లగుండ్ల శ్రీనివాసులు ఉన్నారు. కాగా.. డ్రైవర్ పేరు తెలియాల్సి ఉంది. ఆత్మకూరులో ఒకరిని పరామర్శించేందుకు ప్రభుత్వ వైద్యశాల వద్దకు వెళుతూ ఉండగా ఈ ప్రమాదం జరిగినట్లు- సమాచారం. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.రోడ్డు ప్రమాదంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించాలంటూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. భద్రత చర్యలు చేపట్టాలని రవాణా అధికారులకు మంత్రి సూచనలు చేశారు. నిర్లక్ష్యంగా ఉంటే సహించమని హెచ్చరిస్తూ.. సహాయక చర్యలు తీసుకోవాలని ఫోన్లో అధికారులకు మంత్రి రాంప్రసాద్ ఆదేశించారు.

## పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

(మొదటి పేజీ తరువాయి)

దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

## ఇకపై కొత్త ఈవీఎం బ్యాలెట్ పేపర్లు.. తొలిసారిగా బీహార్ ఎన్నికల్లో అమలు

**సెప్టెంబర్ ,సెప్టెంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**

దేశంలో ఎన్నికల ప్రక్రియను మరింత సులభతరం చేసే దిశగా కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. ఓటర్లకు మరింత స్పష్టమైన, సౌకర్యవంతమైన ఓటింగ్ అనుభవాన్ని అందించే లక్ష్యంతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) బ్యాలెట్ పేపర్ల డిజైన్, ముద్రణలో పలు మార్పులు చేస్తూ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ నూతన విధానాన్ని తొలిసారిగా బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అమలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. **ఓటర్ల సౌకర్యమే ప్రధాన లక్ష్యం**

ఈ కొత్త నిబంధనల ప్రకారం, ఇక మీదట ఈవీఎంపై ఉండే బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థుల ఫోటోలు రంగుల్లో, మరింత పెద్దవిగా కనిపించనున్నాయి. ఫోటో కోసం కేటాయించిన స్థలంలో మూడు వంతుల భాగాన్ని ఆక్రమించేలా వీటిని ముద్రిస్తారు. దీనివల్ల ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థిని సులభంగా గుర్తించేందుకు వీలవుతుంది. అభ్యర్థుల పేర్లను కూడా పెద్ద అక్షరాలతో, ఒకే రకమైన ఫాంట్‌లో ముద్రించడం ద్వారా చదవడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోనున్నారు. ముఖ్యంగా వృద్ధులు, దృష్టి సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఈ మార్పులు ఎంతగానో ఉపయోగపడతాయని భావిస్తున్నారు.

**నాణ్యత, స్పష్టతకు పెద్దపీట**

బ్యాలెట్ పేపర్ల నాణ్యత విషయంలో కూడా ఈసీ ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఈ పేపర్ల కోసం 70 జీఎస్ఎం నాణ్యత కలిగిన కాగితాన్ని ఉపయోగించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ప్రత్యేకంగా పింక్ రంగు పేపర్‌ను వాడాలని ఈసీ నిర్దేశించింది. దీనికి నిర్దిష్టమైన ఆర్‌జీబీ విలువలను కూడా కేటాయించింది. అంతేకాకుండా, అభ్యర్థుల సీరియల్ నంబర్లను అంతర్జాతీయ అంకెల రూపంలోనే (1, 2, 3...) ముద్రిస్తారు. ఈ మార్పులన్నీ ఓటింగ్ ప్రక్రియలో స్థిరత్వాన్ని తీసుకురావడంతో పాటు ఓటర్లలో ఎలాంటి గందరగోళానికి తావులేకుండా చేస్తాయని అధికారులు తెలిపారు.

**సంస్కరణల్లో భాగంగానే ఈ మార్పులు**ఓటర్ల సౌలభ్యాన్ని పెంచేందుకు, ఎన్నికల ప్రక్రియను మరింత సరళతరం చేసేందుకు గత ఆరు నెలల్లో తాము చేపట్టిన 28 సంస్కరణల్లో ఇదొక భాగమని ఎన్నికల సంఘం ఓ ప్రకటనలో పేర్కొంది. "ఈ అప్‌గ్రేడెడ్ ఈవీఎం బ్యాలెట్ పేపర్లను బీహార్‌తో ప్రారంభించి, రాబోయే అన్ని ఎన్నికల్లో ఉపయోగిస్తాం" అని ఈసీ వెల్లడించింది.

## మిథున్ రెడ్డిని కస్టడీకి అప్పగించండి

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించాలంటూ సిట్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే మద్యం కుంభకోణంలో అరెస్టయిన ఎంపీ మిథున్ రెడ్డి ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే.

మరోవైపు ఇదే కేసులో నిందితులుగా ఉన్న ఐఏఎస్ విశ్రాంత అధికారి ధనుంజయ్ రెడ్డి, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిలతోపాటు- గోవిందప్ప బాలాజీలకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి మాత్రం బెయిల్ మంజూరు కాలేదు. అలాగే ఎంపీగా ఉన్న తాను.. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన ఓటు- హక్కు వినియోగించుకోవాలంటూ బెయిల్ కోసం మిథున్ రెడ్డి కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆయనకు సైతం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- హక్కు వినియోగించుకుని.. సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు రాజమండ్రి సెంట్రల్ జైలులో లొంగిపోవాలంటూ ఎంపీ మిథున్ రెడ్డికి కోర్టు స్పష్టం చేసింది. ఇంకో వైపు మద్యం కుంభకోణంలో భాగంగా భారీగా నగదుతోపాటు- ఆస్తులను సైతం ప్రభుత్వ అధికారులు జప్తు చేసిన సంగతి తెలిసిందే.

## 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నట్లు- వివరించారు. భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు- చేయబోతోంది. నవంబర్‌లో దీని నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. దేశంలో అతిపెద్ద డేటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. మా వద్ద కొత్తతరం యువ నాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50 శాతం తొలిసారి గెలిచినవారున్నారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్‌సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం అన్నారు. దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు- కాబోతోంది. విశాఖలో డేటా సిటీ- నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబయి కన్నా రెట్టింపు సామర్థంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నామని లోకేశ్ వివరించారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు

### చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం

**అమరావతి,సెప్టెంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడమే తమ లక్ష్యమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంపై చర్చ జరిగిందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడించారు. సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో మంత్రులు సవిత, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సమావేశ వివరాలను మంత్రులు కొల్లు రవీంద్ర, సవిత వెల్లడించారు. బీసీల రక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించామని, బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడమే తమ లక్ష్యమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలుపై చర్చించామని సవిత పేర్కొన్నారు. బీసీలపై దాడుల నివారించడంపై, వారి రక్షణ కోసం చట్టబద్ధంగా చేయాల్సిన అంశాలపై చర్చించామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బీసీ నేతలు, ప్రజలను వేధించడమే లక్ష్యంగా అక్రమంగా కేసులు పెట్టారని, బీసీలను గత ప్రభుత్వం దారుణంగా హింసించిందని మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు బీసీలకు రక్షణ కల్పిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని, వారి మాన ప్రాణాలను, ఆస్తులు కాపాడేందుకు బీసీ రక్షణ చట్టం తెస్తున్నామని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు (సIIసుశషు షూశషు ఆ). బీసీల రిజర్వేషన్లను చంద్రబాబు 34 శాతానికి పెంచారని, వైసీపీ ప్రభుత్వం ఆ రిజర్వేషన్‌ను 24 శాతానికి తగ్గించిందని అన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల పునరుద్ధరణకు ఏం చేయాలనే దానిపై చర్చించామని, దీనిపై న్యాయ పరిశీలన చేసి పకడ్బందీ చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే లోపు రిజర్వేషన్లను పెంచే పక్రియను పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.

ప్రజా రిపబ్లిక్
గురువారం18 సెప్టెంబర్ 2025

# నంద్యాల లో భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ.
# జన్మ దిన వేడుకలు నిర్వహించిన అభిరుచి మధు

**...పేద,మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని జీఎస్టీ తగ్గింపు.**

**...22 నుంచి నిత్యావసర వస్తువులు తగ్గింపు.**

**...ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు కు సేవాకార్యక్రమాలు.**




**నంద్యాల ప్రజా రిపబ్లిక్:** భారతదేశం అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ బాటలు వేస్తున్నారని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు.బిజెపి పార్టీ నంద్యాల జిల్లా కార్యాలయం వద్ద బిజెపి ,నాయకులు,కార్యకర్తలు తో కేసి ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.బాలాజీ కాంప్లెక్ లోని కళ్యాణ మండపం లో భారీ సంఖ్యలో రక్తదానం చేశారు.ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి చేరుకొని రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసి రోగులకు,వారి బంధువులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ బాటలు వేస్తున్నారని అన్నారు.నిత్యవసర వస్తువులు భారీగా పెరగడంతో పేద,మధ్య తరగతి ప్రజల ఇబ్బందులను కలిసివేశాయన్నారు.ఈ నెల 22 నుంచి జీఎస్టీ తగ్గించడంతో 355 రకాల వస్తువులు తగ్గుముఖం పడతాయన్నారు.చిన్న,చిన్న వస్తువులతో పాటు కార్ల వరకు భారీగా ధరలు అందరికీ అందుబాటులోకి వస్తాయన్నారు.దేశ వ్యాప్తంగా ప్రధాని పుట్టినరోజు వేడుకల సందర్భంగా 15 రోజులు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.మనిషి ప్రణయ్ ఎంతో విలువైనదని రక్తం దొరకక ఎందరో మృత్యువాత పడుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని దేశ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసి,రక్తాన్ని సేకరించి ఎందరో ప్రాణాలు నిలబెట్టడానికి ఆయన పెద్ద మనసుకు సెల్యూట్ చేయాల్సిందే అన్నారు. పూట గడవక ఎందరో ఆకలికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి అన్నదానాలు చేస్తే పలువురు కడుపు నిండుతుందన్నారు.సేవా పహాడ్ అనే పేరుతో ఎన్నో మంచికార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.నంద్యాల జిల్లాలో అన్ని ప్రాంతాల్లో నాయకులు,బూతు కమిటి సభ్యులు సేవాకార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని అన్నారు.పుట్టినరోజు వేడుకలు నాయకులు స్వలాభం కోసం చేసుకునేవారని,ప్రధాని ఆడంబరాలకు పోకుండా ప్రజల సమస్యలు గుర్తించి సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. దేశవ్యాప్తంగా ఎందరో రక్తదానం,అన్నదానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మేడా మురళీధర్, కసేట్టి కృష్ణమూర్తి,కసెట్టి చంద్రశేఖర్,డాక్టర్ ఇంటి ఆదినారాయణ,నిమ్మకాయల సుధాకర్, ఉపేంద్రనాథ రెడ్డి,చంద్ర,బాలముని, బెక్కెం నాగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# దేశం గొప్పనేతను కోల్పోయింది

## -సంస్మరణ సభలో టిడిపి నేత కదిరికోట ఆదెన్న




**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 17, (రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరు టౌన్ లో సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి,మాజీ పార్లమెంట్ సభ్యులు కా.సురవరం సుధాకర్ రెడ్డి మరణం తో భారతదేశం గొప్ప పోరాట యోధుడిని కోల్పోయిందని టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న పేర్కొన్నారు. బుధవారం ఎమ్మిగనూరు పట్టణంలో మంజునాథ ఫంక్షన్ హాల్ (తేరు బజారు) నందు సి.పి.ఐ.పట్టణ కార్యదర్శి జి.రంగన్న అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై కా.సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభలో ప్రసంగించారు. కా.సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి పార్థివ దేహాన్ని సందర్శించి ఆయన సేవలను కొనియాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తదితర నాయకులు పాల్గొన్నారు.

# గర్భిణీలు బాలింతలకు వైద్య పరీక్షలు తప్పనిసరి - వైద్యాధికారులు

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## బండి ఆత్మకూరులో స్వస్త్ నారి - స్వశక్తి పరివార్ అభియాన్



**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):-** గర్భిణీలు, బాలింతలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని గైనకాలజిస్ట్, చిన్నపిల్లల డాక్టర్ లు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వస్త్ నారి - స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం స్థానిక వైద్యాధికారులు డాక్టర్ భావన డాక్టర్ సవితల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ జెడి డాక్టర్ దేవ సాగర్, జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్ చంద్ర రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ కాంతారావు నాయక్ లు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలు బాలింతలకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేశారు. గర్భవతులకు స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా స్కానింగ్, రక్త పరీక్షలతో పాటు రొమ్ము క్యాన్సర్ నోటి క్యాన్సర్ వంటి పరీక్షలు చేయడం జరిగిందని వైద్యాధికారులు తెలిపారు. అలాగే చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ చేయడం, అవసరమైన పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద 01- 04 - 2022 నుండి అర్హులైన గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి, ఆరోగ్య కేంద్రంలో నమోదు చేసుకుంటే మొదటి ప్రసవానికి రూ.5,000, రెండవ ప్రసవంలో ఆడ శిశువు జన్మించిన గర్భిణీ స్త్రీలకు రూ.6,000 వారి ఆధార్‌తో అనుసంధానమైన బ్యాంక్ ఖాతాలో ఐసిడిఎస్ శాఖ ద్వారా జమ చేయబడుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి - డాక్టర్ హేమంత



**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 17,( రిపబ్లిక్ న్యూస్):-**

సీజనల్ వ్యాధుల పట్ల గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని నారాయణపురం గిరిజన ఆస్పత్రి వైద్యాధికారిని డాక్టర్ హేమంత సూచించారు. బుధవారం ఆమె నారపురెడ్డి కుంట గూడెంలో గిరిజనులకు వైద్య పరీక్షలు చేశారు. బిపి, షుగర్ లతోపాటు పలు రకాల వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారందరికీ మందులు పంపిణీ చేశారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులు, అంగన్వాడి చిన్నారులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆమె గిరిజనులకు పలు సూచనలు చేశారు. ఎవరికైనా జ్వరం సోకితే నిర్లక్ష్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. నారాయణపురం ఆసుపత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్ వంటి పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. వాటి ఫలితాల ఆధారంగా చికిత్స చేయించుకోవాలన్నారు. అలాగే పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ గిరిజనులకు సూచించారు. ఇళ్ళ ముందర నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ర

# విజయవాడలో 'స్వస్థ్ నారీ -సశక్త్ పరివార్ అభియాన్'

## కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య








**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్17 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన 'స్వస్థ్ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్' లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ సయ్యద్ నజీర్, సభాధ్యక్షులు బోండా ఉమామహేశ్వర రావు, జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, అధికారులతో పాటు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. మహిళల ఆరోగ్యం, పోషణ, మానసిక ఆరోగ్యం, కుటుంబ సాధికార తపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ"మహిళల ఆరోగ్యం బలపడితే కుటుంబం, సమాజం బలపడతాయి. ప్రభుత్వం వివిధ అభియాన్ల ద్వారా మహిళలకు పూర్తి మద్దతు అందిస్తోంది" అన్నారు. ఆరోగ్య శిబిరాలు, వర్క్‌షాప్‌లు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, స్థానిక మహిళలు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల సంక్షేమాన్ని పెంపొందించడమే ఈ అభియాన్ ఉద్దేశమని అధికారులు తెలిపారు.

# గుత్తి లో గంట నరహరి కి వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గా రావడంతో వైసిపి నాయకులు సంబరాలు

**గుత్తి సెప్టెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తికి చెందిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి గంట నరహరి కి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా మంగళవారం వైసిపి కేంద్ర పార్టీ కార్యాలయం ప్రకటించడంతో బుధవారం వైఎస్ఆర్సిపి నాయకులు, గంటా నరహరి అభిమానులు సంబరాలు జరిపారు. ముందుగా గాంధీ సర్కిల్ వద్ద వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు డిష్ అన్వర్, కుల్లాయి, అశోక్ కుమార్ యాదవ్, ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు గంటా నరహరి కి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా రావడంతో అభిమానుల మధ్య వైఎస్ఆర్సిపి నాయకులు



మధ్య సంబరాలు జరుపుకోవడం జరిగిందని, మున్ముందు మా నాయకుడికి మరిన్ని పదవులు రావాలని మనసారా కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సావిటి అశోక్ కుమార్ యాదవ్, కుల్లాయి స్వామి,షావలి,రంగ ప్రసాద్,ఊబిచర్ల నారాయణస్వామి, అన్వర్, ప్రవీణ్ కుమార్, గురు,సునీల్,సీత హరిబాబు ,గణేష్ ,అబ్దుల్, లాలు,గౌస్, సాయి,అక్రమ్, కిరణ్ ,విజయ్ ప్రసాద్,



దస్తగిరి, కొంగనపల్లె ప్రకాష్,బేతపల్లి చిరంజీవి,లచ్చునుపల్లి సూరి, చిరు, అబ్దుల్, ప్రసాద్, మైను,లక్కీ కుమార్ రామాంజనేయులు, యోగేశ్వర్ నాయుడు, శ్రీపురం మధు, శ్రీపురం చంద్ర, నాగేంద్ర, అనంతపురం రాజా,అనిల్,సురేష్, శివ బీసీ కాలనీ ప్రసాద్ మరియు వైసీపీ నాయకులు గంటా అభిమానులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా విశ్వకర్మ జయంతి.





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 17)**విశ్వకర్మను ప్రపంచంలోనే మొట్టమొదటి వాస్తు శిల్పిగా భావిస్తారని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 17 న విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో విశ్వకర్మ చిత్ర పటానికి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ లు మాట్లాడుతూ... కష్టపడే తత్వం, పట్టుదల, నైపుణ్యం ఉంటే ఏదైనా సాధించవచ్చనే శక్తివంతమైన సందేశాన్ని విశ్వకర్మ ద్వారా మనం నేర్చుకోవచ్చున్నారు. విశ్వకర్మ జయంతి సంధర్భంగా శిల్పకారులు , కళాకారులందరూ విశ్వకర్మను తమ ప్రేరణగా భావించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. వివిధ వృత్తులలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరి వెనుక ఉన్న ప్రేరణే విశ్వకర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలతో పాటు ఎఆర్ డిఎస్పీ భాస్కర్ రావు, ఆర్ ఐలు జావేద్, నారాయణ, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 17, (రిపబ్లిక్ న్యూస్):** ఘనంగా దేశ ప్రధాని జన్మదిన వేడుకలు నాయకుల ఆధ్వర్యంలో జరిగింది. బుధవారం ఈ సందర్భంగా భరతమాత ముద్దుబిడ్డ 125 కోట్ల దేశ ప్రజల ఆశాజ్యోతి దేశ రాజకీయాల్లో ఓటమెరుగని ధీరుడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచన విధానంతో మరియు స్వతంత్ర సమరయోధుల ఆశయ సాధకులు గొప్ప దేశ భక్తుడు నేటి రాజకీయాలలో రావాలనుకునే యువతకు స్ఫూర్తి ప్రదాత భారత ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ 75వ. జన్మదిన సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బిజెపి పార్టీ ఏర్పాటు చేసిన మహా రక్తదాన శిబిరం కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మెగా రక్తదాన శిబిరంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జట్టప్ప, దయా సాగర్, సీనియర్ నాయకులు బిఎల్ నారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు పందికోన ఈరన్న, సీనియర్ నాయకుల గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన శ్రీ మాశినేని సీబీఎస్ఈ స్కూల్ విద్యార్థి



**గుత్తి సెప్టెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని శ్రీ మాసినేని స్కూల్ విద్యార్థి అనంతపురం ఆర్డిటి గ్రౌండ్ లో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ అండర్ 14 రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన శ్రీ మాసినేని స్కూల్ విద్యార్థి ఎస్.చరణ్ ను స్కూల్ డైరెక్టర్ అయినటువంటి మాసినేని అమరేంద్ర, మాసినేని స్వాతి, స్కూల్ ఇంచార్జిలు పవన్, చంద్రశేఖర్ రెడ్డి మరియు ప్రిన్సిపల్ కళ్యాణ శంకర్ అభినందనలు తెలిపారు.. ఇంతటి ఫలితానికి కారకులైన పి ఈ టీ మాస్టర్స్ మొలక తిరుమలేష్ మరియు నరసింహులు కౌసల్య లను స్కూల్ మేనేజ్మెంట్ అభినందించారు.

# మంత్రి అచ్చెన్నాయుడుని కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లాలో యూరియా కొరత రాకుండా అవసరమైన మేరకు అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు... విజయవాడలోని మంత్రి కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడిని ఆయన కలిశారు.. ఈ సందర్భంగా యూరియా సరఫరా పై చర్చించారు.. అనంతరం ఎంపీ మాట్లాడుతూ జిల్లాలోని రైతులు యూరియా పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా కొరత రానీయకుండా చూస్తామని తెలిపారు..

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించిన నంద్యాల పోలీసులు






**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయం నందు బుధవారం అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు కేవలం దేవతల శిల్పి మాత్రమే కాదు, కష్టపడి పనిచేసే ప్రతిఒక్కరికీ ఆదర్శం అన్నారు. విశ్వకర్మను నిర్మాణ శాస్త్రానికి సృష్టికర్తగా, (ఆర్కిటెక్చర్) ఆద్యుడిగా భావిస్తారు. ఆయన దేవతల కోసం స్వర్గలోకం, ద్వారకా నగరం, ఇంద్రప్రస్థ వంటి అద్భుతమైన నిర్మాణాలను సృష్టించారు. అంతేకాకుండా, దేవతల ఆయుధాలైన వజ్రాయుధంతో సహా అనేక శిల్పాలను ఆయన రూపొందించారు. విశ్వకర్మ జయంతి అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, అది శ్రమకు, సృజనాత్మకతకు ఉన్న విలువను గుర్తు చేసే ఒక ఆదర్శం. చేతి వృత్తుల కళాకారులు, ఇంజనీర్లు, కార్మికులు, పారిశ్రామికవేత్తలు వంటి వారందరికీ విశ్వకర్మ స్ఫూర్తిని ఇస్తారు. శిల్పకళ, లోహ పనులు, వడ్రంగం వంటి వివిధ వృత్తులలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరి వెనుక ఉన్న ప్రేరణ విశ్వకర్మ.కష్టపడే తత్వం, పట్టుదల, నైపుణ్యం ఉంటే ఏదైనా సాధించవచ్చనే శక్తివంతమైన సందేశాన్ని విశ్వకర్మ ద్వారా మనం నేర్చుకోవచ్చని అడిషనల్ ఎస్పీ తెలియజేశారు..

## ఎంపిడిఓ కార్యాలయం నందు సాధారణ సర్వసభ్య సమావేశం






**గుత్తి సెప్టెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** గుత్తి మండలం బుధవారం ఎంపిడిఓ కార్యాలయం నందు సాధార ణ సర్వసభ్య సమావేశం ఎంపీడీవఓ ప్రభాకర్ నాయక ఆధ్వర్యం లో ఎంపీపీ విశాలాక్షి అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావే శానికి జెడ్పీటీసీ ఎంపీటీసీలు సర్పంచులు హాజరయ్యారు అనంతరం సర్పంచులు ఎంపీటీసీలు తమ ఊ ర్లలో నెలకొన్న సమస్యలు తాగు నీటి రోడ్డు విద్యుత్ స్తంభాలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమానికి ఆయా శాఖ అధికారులు ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచులు పాల్గొన్నారు

## గుత్తిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**గుత్తి సెప్టెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**



అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని బుధవారం గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం అనంతపూర్ జిల్లా అధ్యక్షులు వెంకట శివ యాదవ్ గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాలు మేరకు గుత్తి పట్టణంలో11 వార్డ్ లో స్మార్ట్ రేషన్ కార్డులను ఇంటింటా తిరిగి పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో 11వ వార్డు బాలు వంశీ స్టోర్ డీలర్ దాదు ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్ ముస్తఫా మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది...

## విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం

### -విద్యుత్ ఏఈ ప్రసన్న కుమార్

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 17, (రిపబ్లిక్ న్యూస్)**



ఎమ్మిగనూరులో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ ఏఈ ప్రసన్నకుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని 23వ వార్డు మునెప్ప నగర్, రాధాకృష్ణ కాలనీలలో పర్యటించారు. వార్డు అధ్యక్షుడు మహబూబ్ బాషా డ్యామేజ్ అయిన స్తంభాలను మార్చాలనే ఫిర్యాదు మేరకు ఆయన పర్యటించారు. ఓవర్ వోల్టేజ్ వల్ల సమస్య ఉందని, త్వరలో పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని చితకబాదిన డ్రైవర్



**మంత్రాలయం, సెప్టెంబర్, 17(, రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థిని చితకబాదిన గ్లోబల్ స్కూల్ డ్రైవర్ నరేష్ బుధవారం ఈ సందర్భంగా విద్యార్థి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రంలో గ్లోబల్ స్కూల్ లో ఎల్కేజీ చదువుతున్నాడు రోజు మాదిరిగానే స్కూల్ మంత్రాలయంలో స్కూల్ బస్సు ఇంటి నుండి బస్సులో అయాన్ అనే విద్యార్థిని ఎక్కించుకొని బస్సు స్కూల్ దగ్గర దిగే సమయంలో డ్రైవర్ చితక కబాదినట్లు తెలిపారు.



## పత్తి వేరుశెనగ ఉల్లి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 17, (రిపబ్లిక్ న్యూస్):**



మంగళవారం ఏఐకేఎస్ ఆధ్వర్యంలో పత్తి వేరుశనగ ఉల్లి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు హనుమంతు సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఆదోని మంత్రులయం పత్తికొండ కోడుమూరు ప్రాంతాలలో పత్తి వేరుశనగ ఉల్లి పంటలు ఎక్కువగా సాగు చేశారు పండిన పంటను గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేకపోతే రైతులు నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటారు. కాబట్టే రైతులు ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఏఐకేఎస్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్లా, రాఘవ రెడ్డి, బడిషావలి, పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన అనంతపురం జిల్లా కిసాన్ మోర్చా నాయకులు

**గుత్తి సెప్టెంబర్ 17( రిపబ్లిక్ న్యూస్)**



అనంతపురం జిల్లా గుత్తి మండలం బిజెపి మరియు పలు రాజకీయ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కలుపుకొని భారతదేశ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ లో కేక్ కట్ చేసి రోగులకు బెడ్లు మరియు పండ్లు అందించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ మండల అధ్యక్షులు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామీణ బూత్ కమిటీ కార్యకర్తలు ప్రజల్ని కలుపుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది

# ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు






**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** ప్రపంచపు తొలి వాస్తు శిల్పి సృష్టికర్తగా పేరొందిన శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు బుధవారం ఉదయం స్థానిక అనంతపురం నగరం గుత్తి రోడ్డు లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది గురు ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ , జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, వీర శైవ లింగాయత్ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ స్వప్న , విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, డిఆర్ఓ మలోలా, ఆలయ చైర్మన్ మౌళి ఆచారి తదితరులు పాల్గొన్నారు.మొదట శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ముఖ్య అతిథులు ప్రత్యేక పూజలు నిర్వహించి విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం లోని కళ్యాణ మండపంలో జరిగిన సదరు జయంతి కార్యక్రమంలో భాగంగా తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలను సమర్పించారు. అనంతరం ముఖ్య అతిథులు ప్రజలందరికీ విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేవ శిల్పిఅయిన విశ్వకర్మ ఎంతో గొప్ప శిల్పి అని, సకల సృష్టికి మూల కారణమైన దేవశిల్పి, శిల్ప శాస్త్ర, ఇంజనీరింగ్, నిర్మాణ రంగాలకు ప్రేరణ అయిన శ్రీ విశ్వకర్మభగవానుని జయంతి వేడుకలను నేడు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్న నేపథ్యంలో వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా, ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డారని ఎంపీ లక్ష్మీనారాయణ తెలిపారు. శ్రీకృష్ణ పరమాత్ముడు పరిపాలించిన పవిత్రమైన ద్వారక నగరాన్ని అలాగే పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనాన్ని నిర్మించడంతోపాటు వివిధ దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారు చేశాడని విశ్వకర్మను దివ్య వడ్రంగి అని కూడా భావిస్తారని చరిత్ర ద్వారా తెలియ వచ్చినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విశ్వకర్మ జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అనేక విధాలుగా పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్నదని అర్హులందరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకమును అవగాహన చేసుకోవాలని సూచించారు. ఈ పథకం సాంప్రదాయ కళాకారులకు ఎంతగానోఉపయోగ పడుతుందని తద్వారా ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు.విశ్వబ్రాహ్మణుల సంక్షేమ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అలాగే బిసి సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. విశ్వకర్మ జయంతి అనేది హిందూ దేవుడు, దైవిక వాస్తు శిల్పి అయిన విశ్వకర్మ పుట్టినరోజున నిర్వహించే పండుగగా తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న ఈ విశ్వకర్మ పూజను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. శ్రీ విరాట్ విశ్వకర్మను ఆదర్శంగా తీసుకొని సమాజంలోని ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. విశ్వకర్మను ఆదర్శంగా తీసుకొని చేతి, కులవృత్తుల నాణ్యత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని పేర్కొన్నారు. విశ్వకర్మ చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. కమ్మరి, వడ్ల, స్వర్ణకార, శిల్పా, కంచరి వంటి వివిధ వృత్తులను సృష్టించి సమాజానికి అవసరమైన వస్తువులను తయారు చేసేందుకు ఆయన చేసిన సేవల పట్ల విశ్వకర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షనీయమన్నారు. అలాగే తాను కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా కర్మాగారాలు మరియు పారిశ్రామిక ప్రాంతాలలో ఇంజనీరింగ్, ఆర్కిటెక్చరల్, వాళ్లు మాత్రమే కాకుండా వడ్రంగులు, చేతివృత్తుల వారు ,హస్త కళాకారులు , మెకానికులు, గోల్డ్ స్మిత్తులు, వెల్డర్లు పారిశ్రామిక కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులు తదితర వారందరూ ఆయనను భగవంతుడుగా కొలుస్తారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. కార్మికులు విశ్వకర్మను కొలిచి తమ పరికరాలను పనిముట్లను పూజిస్తారని అలాగే రైతులు తమ నాగళ్ళు ఇతర వ్యవసాయ పనిముట్లను పూజిస్తారని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.తెలుగు రాష్ట్రాలలో విశ్వకర్మ జయంతి వేడుకలు ప్రాముఖ్యత కలిగినదని, పారంపరిక కలలను వృత్తులను కాపాడుకోవాలని అనుకునే వారందరికీ విశ్వకర్మ శాశ్వత స్ఫూర్తిదాతగా నిలుస్తున్నారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలనీ విశ్వ బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

అంతకుముందు జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ తెలుగు సంస్కృతిలో విశ్వకర్మ ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు. ముఖ్యంగా వేద, పురాణ, శిల్పశాస్త్ర గ్రంధాలలో విశ్వకర్మ ఉల్లేఖనలు, ఆయన యొక్క విశ్వ జనీన ప్రాధాన్యతను చాటి చెబుతున్నట్లు తెలిపారు. విశ్వకర్మ చేసిన పనులు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. దేవతల మందిరాలు, యజ్ఞ వేదికలు, రథాలు,మండపాల నిర్మాణాలు లాంటి అనేక పనులు చేసి విశ్వకర్మ భావితరాలకు ఆదర్శంగా నిలిచారని జెడ్పీ చైర్మన్ పేర్కొన్నారు.అలాగే కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు విశ్వకర్మ ప్రాధాన్యత గురించి వివరించారు. అనంతరం బీసీ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థినీల సాంప్రదాయ నృత్య రూపకం ఆహుతలను ఎంతగానో









ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి కుష్బూ కొఠారి , బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ సుభాషిని, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఏ, బాలకొండయ్య, అర్బన్ తాసిల్దార్ హరిప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్,నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, మాల కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి , ఎస్సార్ నాగభూషణం, సరిపుటి రమణ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. పలువురు బీసీ సంక్షేమ శాఖ అధికారులు, నాయకులు విశ్వబ్రాహ్మణ సంఘం , బిసి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆరోగ్య భాగ్యం

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం వైద్యం, సెప్టెంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** ఆరోగ్య శిబిరాలతో మహిళలకు మెరుగైన వైద్యం అందించి మహిళా ఆరోగ్య భద్రత లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ " కార్యక్రమం ప్రారంభోత్సవం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సమావేశ భవనం నందు నిర్వహించారు.

సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ .విజయశ్రీ , సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్, సుబ్ర హ్మణ్యం, డా. డేవిడ్ సెల్వం రాజు, నరసింహులు ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర ,మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలి అప్పుడే ఆ కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని తెలియజేశారు.స్త్రీ సమాజంలో ఒక తల్లిగా , చెల్లిగా , కూతురిగా ఎంతో ముఖ్య భూమిక పోషిస్తూ ఉంటారని అందుకే ఆమె ఆరోగ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి మహిళకి వైద్య పరీక్షలు చేయాలని వాటి ఆధారంగా




ఏరకమైన వ్యాధులు ఏ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయో తెలుసుకొని వాటి ఆధారంగా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకునేందుకు వీలవుతుందన్నారు. పార్లమెంట్ పరిధిలో ఆసుపత్రులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ. డా. ఈ బీ దేవి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ను,ఆరోగ్య ఉప కేంద్రాలలోను,కమ్యూనిటీ ఆసుపత్రులలోనూ , ఏరియా ఆసుపత్రులలో 15 రోజుల పాటు మహిళలకు వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్, డి సి హెచ్ ఎస్ , ఐ సి డి సి ప్రాజెక్ట్ డైరక్టర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని వైద్య శాఖలో అన్ని విభాగాలలో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్య సేవలు అందిస్తూ





ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్య అవగాహన కోసం ఏర్పాటు చేసిన హెల్త్ ఎగ్జిబిషన్ ను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అధికారులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాసులు , డా హేమంత్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ అధికారి మల్లికార్జున , డాక్టర్ యుగంధర్ , డా అనుపమ, డా విష్ణుమూర్తి , డా శ్రీనివాసరెడ్డి , డా గంగాధర్ రెడ్డి, డా సుమన ,డెమో త్యాగరాజు, నాగరాజు , గంగాధర్, ఆసుపత్రి ఆర్ యం ఓ డాక్టర్ రామకృష్ణ , డిప్యూటీ ఆర్ యం ఓ డాక్టర్ హేమలత తదితరులు తరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ గంధం చెట్టు అక్రమంగా నరికివేత



**చౌడేపల్లి సెప్టెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్**
శ్రీ గంధం చెట్టును అక్రమంగా దొంగలించుకుని వెళ్లారని రైతు తెలిపాడు. రైతు మునీంద్ర కథనం మేరకు మండలంలోని ఏ కొత్తకోట పంచాయతీ, అగ్రహారం గ్రామానికి సమీపంలోని నల్లరాల వంక వద్ద తన వ్యవసాయ భూమి ఉందని రాత్రి వర్షం కురుస్తున్న సమయంలో మిషన్ తెచ్చి 200 కిలోలు ఉన్న శ్రీగంధం చెట్టును దొంగతనంగా కోసుకొని వెళ్లారని రైతు వాపోయాడు ఏళ్ల తరబడి చెట్టును పెంచితే దొంగల పాలు అయిందని అతను అంటున్నాడు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**చౌడేపల్లి సెప్టెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్**
మండల కేంద్రమైన చౌడేపల్లిలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు బుధవారం స్థానిక బస్టాండ్ లో భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు అనంతరం ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు పండ్లు బ్రెడ్డు అందించారు దేశంలో సుస్థిరపాలన అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కడియాల మనోహర్ రాష్ట్ర ఐటీ సెల్ సభ్యుడు గందోడి ప్రవీణ్ కుమార్ ఎస్సీ సెల్ నాయకులు శేఖర్ బాబు బీసీ నాయకుడు రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు

## కుప్పం మండలం సింగారపురానికి చెందిన పెరిమాల్ మృతి



**కుప్పం రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 17** మల్లానూరు గ్రామ పంచాయతీ కృష్ణాపురం సమీపంలో రైల్వే ట్రాక్ లో పడి సింగారపురానికి చెందిన పెరుమాళ్ అనే వ్యక్తి మృతి . పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా వైద్య మరియు ఆరోగ్య శిబిరాలు



**బైరెడ్డిపల్లి సెప్టెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్!**
ప్రధానమంత్రి గారి జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17 తేది నుండి అక్టోబర్ 2వ తేది వరకు జరిగే స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 19 వ తేదీన స్పెషలిస్ట్ డాక్టర్లచే 18 సంవత్సరాలు దాటిన మహిళలందరికీ ఉచిత ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు బిపి,షుగర్,నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు, కిషోర బాలికలకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు,గర్భవతులకు, చెవి,ముక్కు,పంటి సమస్యలకు,చెవి,ముక్కు,పంటి సమస్యలకు,మరియు టిబి పరీక్షలు ఉచితంగా జరుపబడును అని డాక్టర్ విజయ్ చందర్ మండల ప్రజలకు తెలియజేశారు,జీవన శైలిలో మార్పుల కారణంగా ముందస్తు వైద్య పరీక్షలు ప్రజలందరూ చేసుకోవాలని ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని రాబోయే జబ్బులను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్యం చేసుకోవచ్చని తెలిపారు

## కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వనమహొత్సవం



కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్) జగిత్యాల జిల్లా అటవీ శాఖ, జిల్లా యువజన క్రీడావిభాగం, ఎన్ ఎస్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్ల ఆధ్వర్యంలో బుధవారం వనమహొత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సాందీప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహొత్సవ కార్యక్రమం ఒక మంచి కార్యక్రమం అని "ఏక్ పేడ్ మాకే నామ్" అనే పేరుతో ప్రతి విద్యార్థి ఒక చెట్టును నాటే భాధ్యతను తీసుకోవాలని, రాబోయే రాబోయే తరాల్ని ప్రకృతి వైపరిత్యాల నుండి రక్షించేవి చెట్లేనని అన్నారు. కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించేది చెట్లేనని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచే భాధ్యత ప్రతి విద్యార్థి విధిగా తీసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిఆర్వోలు సురేష్ రావ్ (కోరుట్ల), అరుణ్ కుమార్ (మెట్ పల్లి), చైతన్య శ్రీ (ఎఫ్ఆర్వో), ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్ల ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ రాజకుమార్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని,

## నారాయణఖేడ్ మున్సిపాలిటీలో రోడ్డుపై వరి నాట్లు వేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ఏ ఒక్క రూపాయి పని కూడా చేయలేదని నారాయణఖేడ్ బైపాస్ రోడ్ లో గుంతలు పడి ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలలో నీరు ఆగి పట్టణ ప్రజలకు తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్నారని రోడ్డు పైన వరి నాట్లు వేసి నిరసన తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు..ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు లాయక్, గోపాల్,మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, నారాయణఖేడ్ మండల పార్టీఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, మాజీ సర్పంచ్లు సంగప్ప, సంజీవ్, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, నాయకులు మాల్గొండ, బషీర్, విఠల్,రాజు ముదిరాజ్, నర్సింలు, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ బీసీ ప్రజా సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గా రాళ్లబండి ప్రసాద్



**తెలంగాణ రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 17**
తెలంగాణ బీసీ ప్రజా సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గా రాళ్లబండి ప్రసాద్ ను తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ నియమించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు పోలవేణి నరేశ్ తదితరులు పాల్గొన్నారు ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లో కమిటీలు వేసి కార్యకర్తల్ని నియమించి బిసి ప్రజా సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం అని ముఖ్యంగా మహిళలకి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుద్ది అని ఆయన అన్నారు...

## తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి,సబ్ కలెక్టర్ ఉమా హారతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో సెప్టెంబర్ 17 సందర్భంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే స్వగృహం ఎదుట,ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయం లో,నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,సబ్ కలెక్టర్, ఉమా హారతి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.1947 ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వతంత్ర%శీ% వచ్చిన తెలంగాణ స్వాతంత్ర%శీ% రాక నిజాం పాలనలో మగ్గిపోతున్న సందర్భంగా అప్పటి ప్రధాన మంత్రి శ్రీ. జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో అప్పటి హొంమా%శీ%త్రి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి అధ్యక్షతన నిజాం పాలనపై రజాకర్ల దురగతాలపై సైనిక చర్యగా జరిపి యుద్ధంలో నిజాంను ఓడించి తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వతంత్రలను ప్రసందించిందని పేర్కొన్నారు.అదే విధంగా ఎంతో మంది అమరవీరులతో ఏర్పడి తెచ్చుకున్న తెలంగాణ లో తెలంగాణ ప్రజలు నయా నిజాం( కేసీఆర్) నిరంకుశ పాలనను అంతమొందించి,ప్రజా పాలనా తీసుకువచ్చిన సందర్భంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నట్టు ఎమ్మెల్యే గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తదితర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నీలకంఠ సమాజం 30 వ వార్షికోత్సవ సభలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18రిపబ్లిక్ న్యూస్**
పెద్ద శంకరంపేట పట్టణంలోని నీలకంఠ సమాజం అధ్యక్షులు నీలకంటి విట్టల్ ఏర్పాటుచేసిన నీలకంఠ సమాజం 30 వ వార్షికోత్సవ సభలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు శ్రీ మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆయనను సన్మానించిన అఖిలభారత నీలకంఠ సమాజం అధ్యక్షులు లోక లక్ష్మీ రాజ్యం , మహిళా అధ్యక్షులు నిలకంటి అరుణ ప్రశాంత్ మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, రాష్ట్ర సంఘం బాధ్యులు కడవెరుగు నర్సింలు , వీరబత్తిని అంబయ్య , మరగల దయానంద్,అడిషనల్ కలెక్టర్ నటరాజు గారు, సుధాకర్ లోక మనోహర్ మండల బాధ్యులు నీలకంటి దయానంద్, నీలకంటి విజయ్ కుమార్ సార్, కరణం రామ్ చందర్, నీలకంటి రాజు,నీల కంటి ప్రశాంత్, నీలకంటి నారాయణ, నీలకంటి రమేష్, నీలకంటి శ్రీశైలం సంఘ మహిళా సభ్యులు, సంఘ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని 23 వార్డ్ హనుమాన్ నగర్ లో వార్డ్ ఇంచార్జీ చెట్టిపెల్లి ఓం ప్రకాష్ మమత ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ విమోచన దినం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసి, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక్య పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో కోరుట్ల బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, సేవా పక్వాడ కో కన్వీనర్ సుధవేణి మహేష్, కార్యదర్శులు ఇట్యాల నవీన్, చెట్లపల్లి సాగర్, ఎర్ర రాజేందర్, రమణ సార్, నారావేని అశోక్, దామా శ్రావణ్, చరణ్, గుడ్డేటి రాజేందర్, ఆకుల ఆనంద్, సాయిలు, గంగాధర్, పండుగ వీరేశం, మహిళలు. మారంపల్లి పుష్ప, చిట్యాల లత, తునికి శ్యామల, బత్తుల స్రవంతి పాల్గొన్నారు.

## స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం ప్రారంభం

### - వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక- జితేందర్ రెడ్డి





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17( రిపబ్లిక్ న్యూస్)**
స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నిర్వహించే వైద్య శిబిరాలను జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బుధవారం వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుండాటి గోపిక మాట్లాడుతూ ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉంటేనే తమ కుటుంబంతో పాటు, అభివృద్ధి చెందిన భారత నిర్మాణం సాధ్యపడుతుందని పేర్కొన్నారు. అనంతరం మండల వైద్యాధికారి డా. లవ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో సాధారణ వైద్య సేవలతోపాటు ప్రత్యేక ఓపిలో భాగంగా చెవి,ముక్కు, గొంతు సంబంధిత వ్యాధులకు 85 మంది మహిళలకు 14 రకాల హెల్త్ ఇండికేటర్ ల మీద స్క్రీనింగ్ చేసి వైద్య సేవలందించారు. తిరిగి ఈనెల 22న నిర్వహించే శిబిరంలో గైనకాలజిస్ట్ వైద్యులచే వైద్య సేవలు అందిస్తామని, మహిళలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డా. లవ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుండాటి జితేందర్ రెడ్డి, డా. లవ కుమార్ తో పాటు డా. శ్రావణ్ ,డా. షమీనా, డా. అంజన, డా. విజయ్, ఆరోగ్య పర్యవేక్షకురాలు మనోరమ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, స్టాఫ్ నర్సులు సరోజన, విజయ, సుమలత, ఫార్మసిస్ట్ నజియా , శేఖర్ మరియు ఆశా వర్కర్ లు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గోపతి జనార్ధన్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కేక్ కట్ చేయించి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దుబ్బాక సాగర్, జక్కుల మహేష్, దశముఖి శివన్న, శ్యాంసుందర్, వడ్కాపురం తిరుపతి, దేవునిపల్లి అశోక్, కొల్లూరు జితేందర్( జిత్తు), బోడకుంటి తిరుపతి, దుంపేటి కిరణ్, అంకం సతీష్, గట్ల రాజేందర్, కరాట చక్రపాణి, ఎనగందుల రవి, తనుగుల సుధాకర్, సంకోజు ఈశ్వర్, ఇమిడిశెట్టి మొగిలి, పాలితం కొమురయ్య, సుద్దాల రమేష్, అల్లం రవి, తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల జిల్లా నూతన లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా నూతన లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులందరూ కలిసి జగిత్యాల జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏనుగంటి సామ్రాట్ ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ అన్వర్, ప్రధాన కార్యదర్శి బొమ్మల శంకర్, సహాయ ప్రధాన కార్యదర్శి అంజాద్ ఖాన్, కోశాధికారి రాచకొండ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ఫరూక్, షైక్ వాజీద్, కొండా శ్రీనివాస్, మొహమ్మద్ ఫిర్దోస్, మొహమ్మద్ రఫీక్, మోహన్ లు ఎన్నికయ్యారు.

## రామాజీపేటలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**రాయికల్ పట్టణం,సెప్టెంబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల మహేష్ గారు , మండల ఉపాధ్యక్షులు వట్టిమల్ల శ్రీనివాస్ గారు , మండల సీనియర్ నాయకులు కోల శంకర్ గారు బూత్ అధ్యక్షులు బోయినీ నరేందర్, ఏనుగంటి నాగరాజు గార్లు మరియు సీనియర్ నాయకులు గంగా స్వామి, ఎర్రరెడ్డి, మల్లారెడ్డి, రాజేష్, తిరుపతి , రాము, రాజేందర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయికల్ మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం



**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతు మండల బిజెపి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా శాఖ ఆదేశాల మేరకు రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో మన ప్రియతమా ప్రధాని విశ్వగురు శ్రీ నరేంద్ర దామోదర్ దాస్ మోడీ గారి 75 వ జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదానం శిబిరం జిల్లా పార్టీ కార్యలయం లో నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా రాయికల్ మండలం నుండి భారీ ఎత్తున కార్యకర్తలు రక్తాధానం చేసారు ఇట్టి కార్యక్రమం లో రాయికల్ మండల అధ్యక్షులు ఆకుల మహేష్ ప్రధాన కార్యదర్శులు బండారి సాయిరాజ్ గౌడ్,ఏనుగు రవీందర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి,తాజా మాజీ ఎంపీటీసీ రాజనాల మధు,ఉపాధ్యక్షులు మోతుకూరి శ్రీను గౌడ్, దిశ కమిటీ మెంబెర్ భిక్కు నాయక్ కార్యదర్శి నల్లాల శేఖర్, జలపతి,వేణు, రాజశేఖర్,పరమేశ్వర్, మహిపాల్, జితేందర్, ధర్మరాజు, మహేష్, రాజు, రాజేశం వివిధ గ్రామాల బుత్ అధ్యక్షులు సీనియర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఫ్రూట్స్ డే



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
ధర్మారం మండలం రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం రోజున ఫ్రూట్స్ డే ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులువిద్యార్థులకు ఫ్రూట్స్ పై పాఠశాల అవగాహన కల్పించారు. కలర్ టెస్ట్, నేమ్స్ ఫ్రూట్స్ పై ఒకటవ మరియు రెండవ తరగతి విద్యార్థులకు వాళ్ళ తల్లి తండ్రులు సమక్షంలో విద్యార్థులచే చెప్పించడం, వాటి రంగు మరియు ఫ్రూట్ పేరు విద్యార్థులు దానికి సంబంధించిన ఫోటోతో వివరించడం జరిగింది. అలాగే కన్నులకు గంతలు కట్టి ఫ్రూట్స్ ముక్కలు నోట్లో పెడితే దాన్ని తిని పండు పేరు చెప్పడం పట్ల విద్యార్థులు మరియు వారి తల్లి తండ్రులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ పాఠశాలలో ఎక్కువగా కృత్యాధార భోధన ద్వారా పిల్లలకు అర్థం అయ్యే విధంగా నేర్పిస్తున్న విధానం చాలా బాగా ఉందని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.. ప్రధానోపాధ్యాయులు సముద్రాల వంశీ మోహనాచార్యులు మాట్లాడుతూ పిల్లలకు కృత్య ధారంగా ఫ్రూట్స్ డే నిర్వహించామని దీనికి విద్యార్థులు మరియు తల్లిదండ్రులు నుండి మంచి స్పందన వచ్చిందని తెలిపారు.

# కారణజన్ముడు నరేంద్ర మోడీ

## - భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల్లో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు, ప్రతినిధి సెప్టెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కారణజన్ముడని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. బుధవారం నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక గౌరీ గోపాల్ హాస్పిటల్ సర్కిల్ వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ తన రాజకీయ చతురతతో దేశాన్ని పురోగవృద్ధి దిశలో పయనింప చేస్తున్నారనీ అన్నారు. కష్టనష్టాలతో కొట్టి మిట్టాడుతున్న భారతదేశ ఆర్థిక వ్యవస్థను సరిదిద్ది ప్రపంచంలోనే నాలుగో స్థానానికి చేరుకునేలా కృషి చేశారని ఆయన కొనియాడారు. ఒకప్పుడు అగ్రరాజ్యం అమెరికా ఏమి చెప్పినా ఎదురు చెప్పేవారు లేకుండా తల ఊపే పరిస్థితి ఉండేదని, కానీ భారత ప్రధానిగా నరేంద్ర మోడీ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆ రోజులు పోయి స్వశక్తితో ఎవరినైనా ఎదిరించగలిగే స్థాయికి భారతదేశం ఎదిగిందని టీజీ అన్నారు. కరోనా కష్టకాలంలో దేశాన్ని అంతటిని ఒక తాటిపైకి తీసుకొచ్చి ఆ మహమ్మారి నుంచి భారతదేశాన్ని కాక ప్రపంచాన్ని అంతటినీ కాపాడిన వ్యక్తి



మోడీ యేననీ అన్నారు. ప్రపంచ దేశాలన్నీ కరోనా మహమ్మారిని ఎదుర్కోవడానికి తలకిందులు అవుతుండగా మన దేశంలోనే వ్యాక్సిన్ తయారు చేయించి దానిని తొలిసారిగా తన మీదనే ప్రయోగించుకున్న అత్యంత ధైర్యవంతుడు ప్రధాని మోదీ అని ఆయన కొనియాడారు. దేశ హితం కోసం జన్మించిన కారణజన్ముడైన మోడీ 125 సంవత్సరాల పాటు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించి దేశానికి దశ దిశ నిర్దేశం చేయాలని టీజీ వెంకటేష్ కోరారు. అలాగే ఆయన వంద సంవత్సరాల దాకా రిటైర్మెంట్ గురించి కూడా ఆలోచించకూడదని అన్నారు. నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ



ఆధ్వర్యంలో సమాజానికి ఉపయోగపడే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రక్తదాన శిబిరం సందర్భంగా రక్తదానం చేసిన దాతలందర్నీ టీజీ వెంకటేష్ అభినందించారు. ఈ శిబిరంలోనే డాక్టర్ కొట్టే చెన్నయ్య రచించిన జాతీయ స్థాయిలో పద్మ అవార్డులు అందుకున్న వారి చరిత్రను తెలియజేస్తూ అనంత పద్మ కుసుమాలు అన్న పుస్తకాన్ని టీజీ వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు పోలంకి రామస్వామి, మాధవిలత తదితరులు పాల్గొన్నారు.

# వినోద వసతుల అభివృద్ధికి చర్యలు.

## - నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 17 ( రిపబ్లిక్ న్యూస్)**



నగరంలోని ప్రజలకు మెరుగైన వినోద సౌకర్యాలు, ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన జొహరపురం రోడ్డులోని ఇండోర్ స్టేడియం, టెన్నిస్ కోర్టు, సి %డ% డి వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్, అక్కడే ఉన్న మున్సిపల్ పార్కును పరిశీలించారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు ఇండోర్ స్టేడియం చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉదయం పూట వ్యాయామం, వినోదం కోసం వచ్చే ప్రజలు సౌకర్యంగా ఉపయోగించుకునేలా శుభ్రత పనులు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే, నగరంలో పెరుగుతున్న నిర్మాణ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించి పర్యావరణానికి భారం కాకుండా చూసుకోవాలని కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. పార్కులను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడమే కాకుండా, పిల్లలు, మహిళలు, వృద్ధులు అందరూ సౌకర్యవంతంగా వినియోగించుకునేలా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆనందదాయకమైన వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని, ప్రతి పౌరుడు ఈ సదుపాయాలను సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తే నగరం మరింత అందంగా, ఆధునికంగా తీర్చిదిద్దబడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని వినోద సౌకర్యాల విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఈఈ నరేష్, ఏఈ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి లోరాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘ అధ్యక్షులు అశోక్ బాబు ఒక్క వ్యక్తికి నాలుగు పోస్టులు విమర్శించారు

**తిరుపతి రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 17**




అంతర్జాతీయ ఖ్యాతి ఉన్నటువంటి తిరుపతి లోని ఎస్వీ యూనివర్సిటీలో ఒకటే వ్యక్తి నాలుగు పోస్టులు నిర్వహించడం ఆశ్చర్యంగా ఉందని రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు ఆశ్చర్య వ్యక్తం చేశారు, ఒక ఎన్ఎంఆర్ గా చేరినటువంటి తాండవ కృష్ణ అనే అతను ప్రస్తుతం సివిల్ ఏ.ఈ.,డి ఈ, ఈ .ఈ పోస్టులు నిర్వహించటపై ప్రమోషన్స్ కోసం ఎదురు చూస్తున్న అధికారులు పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నది, రాష్ట్రంలో ఒకపక్క నిరుద్యోగం పెరిగిపోతూ ఉంటే అదేవిధంగా సదర యూనివర్సిటీలో ప్రమోషన్స్ కోసం ఎస్సీ, ఎస్టీలు, ఎదురు చూస్తూ ఉంటే, వారి యొక్క ఎదురుచూపులు మాత్రం విసి ,రిజిస్టర్ లు కళ్ళున్న ధృతరాష్ట్రును వలె వ్యవహరించడం అనుమానాలకు తావు తీస్తుంది, వి .సి, రిజిస్ట్రార్లు ఆమ్యా..మ్యాల కి అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరించడంతో..తదుపరి అర్హులైన వారు సర్వీస్ మొత్తం కోల్పోయేలాగా ఉన్నారు, యూనివర్సిటీలో అవినీతి సొమ్ము ఎంతమంది చేతులు మారుతుంటే, ఒక వ్యక్తికి ఇన్ని పదవులు ఇస్తారని, వి.సి, రిజిస్టర్ యొక్క దుచ్చేర్యలు పై అశోక బాబు మండిపడ్డారు, ఇప్పటికే తాండవ కృష్ణ అనే వ్యక్తి అనేక అవినీతి ఆరోపణలతో సివిల్ వర్క్ కాంట్రాక్ట లలో బారి గా గోల్మాల్ చేశారని, తిరుమల వెంకన్న స్వామికే పంగనామాలు పెట్టిన, లంచాల మరిగిన అధికారులు నిమ్మక నీరు ఎత్తినట్లు ఉన్నారని, తక్షణం తాండవ కృష్ణ నీ సస్పెండ్ చేయాలని, ఆయనపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేయాలని, వెంటనే అవినీతిపైన గాని, ఆయన నాలుగవతారాలపైన గాని చర్య తీసుకుపోతే ఎస్వీ యూనివర్సిటీ ఎదురుగాని అన్ని ఉద్యోగ సంఘాలు, దళిత ప్రజా సంఘాలతో నిరసన వ్యక్తం చేస్తామని అశోక్ బాబు తెలిపారు

.

## దళిత రణభేరి జయప్రదం చేయాలి

### ఈనెల 24న విజయవాడలో దళిత రణభేరి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి






**చౌడేపల్లి రిపబ్లిక్ న్యూస్) సెప్టెంబర్ 17**ఈనెల 24వ తేదీ విజయవాడలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దళిత రణభేరి సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వసంతపల్లి సురేష్ పిలుపునిచ్చారు బుధవారం నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ భవనం వద్ద దళిత రణభేరి పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24 వ తేదీ విజయవాడ లో ధర్నా చౌక్ వద్ద నిర్వహిం చనున్న దళిత రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ఏ పార్టీ వచ్చిన దళితుల వారి హక్కులను కాల రాస్తున్నారని, రాజ్యాధికారం ద్వారానే హక్కులు సాధించుకోవచ్చునని అంబేద్కర్ ఆనాడే తెలిపారని అందుకోసం అందరూ సహకారంతో కృషి చేద్దామన్నారు .ఈ కార్యక్రమం లో బి ఎస్ పి నాయకులు అధ్యక్షులు అద్దిగాల అంజప్ప బాలసుబ్రమణ్యం నాగరాజు కృష్ణ నాగప్ప రామకృష్ణ దళిత నాయకులు మునెప్పన్న పాల్గొన్నారు.

## తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్లో అధునాతన పాల్ లాబ్





**మహానంది, సెప్టెంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):-** మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఏపి మోడల్ స్కూల్లో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పర్సనలైజ్డ్ అడాప్టివ్ లర్నింగ్ ల్యాబ్ ను ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ కె.లక్ష్మణరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు తమ నేర్చుకునే శైలికి,సామర్థ్యాలకు అనుగుణంగా, తాము కోరిన వేగంతో చదువుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ ల్యాబ్ లో 30 అధునాతన కాన్ఫిగరేషన్ గల టాబ్ లు, హెడ్‌ఫోన్లు విద్యార్థులకు అందుబాటులో ఉంచామన్నారు. ఈ ల్యాబ్ 6వ తరగతి నుండి 9 వరకు విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. తెలుగు,ఇంగ్లీష్,గణితం వంటి ప్రధాన విషయాలను వ్యక్తిగత అభిరుచులకు తగ్గట్లుగా సులభతరంగా నేర్చుకోవచ్చు అన్నారు. పాల్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు వ్యక్తిగతంగా నిర్దేశిత మార్గాల్లో అభ్యాసం,వీడియో పాఠాలు, తక్షణ ఫీడ్‌బ్యాక్ లాంటి శిక్షణ అందుతుందని తెలిపారు. పాల్ ల్యాబ్ విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని,బాగా నేర్చుకునే అవకాశాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

# మహిళల ఆరోగ్య పరిరక్షణ తో కుటుంబాల బలోపేతం సాధ్యమవుతుంది

## ఇంచార్జి కలెక్టర్ డా. బి.నవ్య

**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 17( రిపబ్లిక్ న్యూస్)**

మహిళల ఆరోగ్యపరిరక్షణతోకుటుంబాల బలోపేతం సాధ్యమవుతుందని ఇంచార్జి కలెక్టర్ డా. బి.నవ్య పేర్కొన్నారు..బుధవారం స్థానిక ఏ క్యాంప్ లో ఉన్నటువంటి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ మాసోత్సవాలు, 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను నిర్వహించారు.. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి గారు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలను ఈరోజు ప్రారంభించడం జరిగిందన్నారు... అదే విధంగా 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను కూడా ఈరోజు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు... స్త్రీ ఆరోగ్యంగా ఉండడం ఎంత ముఖ్యమైనదని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలను క్యాంపెయిన్ మోడ్ లో ఈ కార్యక్రమాన్ని లాంచ్ చేయడం ద్వారా తెలియజేస్తున్నారన్నారు..

మన ఇంట్లో అందరూ తిన్న తర్వాతే అమ్మ భోజనం చేయడం అప్పుడప్పుడు మనం గమనిస్తూ ఉంటామని, అది కరెక్ట్ కాదని అందరూ కలిసి భోజనం చేయాలన్నారు. అమ్మల ఆరోగ్యనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఇస్తూ అందుకు పెద్ద పీట వేస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందన్నారు...ముఖ్యంగా ఇప్పుడు మనం చూసుకుంటే మన జీవనశైలి విధానం లైఫ్ స్టైల్ మోడిఫికేషన్ ద్వారా కూడా కొంత హెల్తీగా ఉండే పరిస్థితి ఉంటుందన్నారు.. ముఖ్యంగా పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలి అనే విషయం పై ఎక్కువ శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుందని బ్యాలెన్స్ డైట్ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు..మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైస్ ఎక్కువ తింటామని, ప్రోటీన్ కంపోనేంట్ లు చాలా తక్కువ ఉంటుందన్నారు. పప్పులు, మిల్లెట్స్, రాగులు, సజ్జలు, కొర్రలు అలాగే పప్పు దినుసులు లాంటివి మన ఆహారంలో ఎక్కువ శాతం మనం తీసుకునే విధంగా ప్రజలలో అవగాహన




వచ్చిందన్నారు.. అలాగే ముడి పదార్థాలు, కార్బోహైడ్రేట్లు లాంటివి వినియోగం చేయడం తక్కువ చేసుకోవాలన్నారు... కార్బోహైడ్రేట్లు వినియోగం చేయడం వల్ల ఓబిసిటీ ప్రాబ్లం ఎక్కువ వస్తుందన్నారు.. సమతుల్యమైన ఆహారాన్ని అందరూ కూడా ఇదొక లైఫ్ స్టైల్ మన జీవన శైలిలో దీన్ని ఒక భాగంగా చేసుకోవాలన్నారు.. పిల్లలకి చిన్నప్పటినుంచి ఈ జీవన శైలిని అలవాటు చేయాలన్నారు.కొర్రలు, సజ్జలు తో ఆహార పదార్థాలు చేసి పిల్లలకి తినిపిస్తే మంచిగా పోషక విలువలు ఉన్న సమతుల్యమైన ఆహారం పిల్లలకి అందుతుందన్నారు.. పిల్లలకి కంపల్సరీగా ప్రోటీన్ బేస్ డైట్ ఇవ్వడమనేది చాలా ముఖ్యమన్నారు.. ఒత్తిడి, ఆందోళన వల్ల బిపి అనేది ఎక్కువ వస్తుందన్నారు.. బిపి ద్వారా గుండె సంబంధిత సమస్యలు, నరాలకు సంబంధించిన సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు.. మహిళలలో ఎక్కువగా మెనోపాస్ టైం కి ఎముకలు బలహీనత పడి నడవడం కష్టంగా ఉండడం లాంటివి చూస్తూ ఉంటామన్నారు.. వీటన్నిటిని అధిగమించడానికి మానవ జీవన శైలిలో యోగాన్ని ఒక విధానం కింద మార్చుకోవాలన్నారు... యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రోటోకాల్ ప్రకారం నేర్చుకున్న యోగా కార్యక్రమాలను ప్రతి రోజు కాసేపు చేసిన యెడల ఒత్తిడి, ఆందోళన కి సంబంధించి సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు.. యోగ చేయడం ద్వారా చదువుకునే పిల్లల్లో ఏకాగ్రత మరియు దృష్టి పెరుగుతుందన్నారు.. అదే విధంగా వాకింగ్ కూడా రోజు కి అరగంట చేసిన ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయన్నారు..

గర్భవతుల ఆరోగ్యం మీద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెడతారన్నారు... టేక్ హెూమ్ రేషన్ కిట్లు, ఐరన్



ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్ ను వారికి అందచేస్తూ వాళ్ళ ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఉంటారన్నారు... టేక్ హెూమ్ రేషన్ కిట్లలో ఇచ్చే ప్రతి పదార్థం కూడా దాంట్లో పోషక విలువలు అన్నీ కూడా ప్రెగ్నెంట్ మహిళ కి అవసరమైనవన్నారు.. గర్భవతులు వాటిని తినడం చాలా అవసరమని అప్పుడే కడుపులో ఉన్న బిడ్డ ఎదుగుదల బాగుంటుంది, ప్రాపర్ గా మంచి వెయిట్ తో బేబీ డెలివరీ జరుగుతుందన్నారు..

పోషణ్ మాహ్ కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు నెల రోజులు వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు..స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ (మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు) స్క్రీనింగ్ ప్రోగ్రాం కూడా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.. ప్రతి ఒక మహిళ కూడా స్క్రీనింగ్ పరీక్షలను చేయించుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ మహిళలకి సూచించారు...రొమ్ము క్యాన్సర్ గానీ యుటరస్ క్యాన్సర్ గానీ ఇది మహిళల్లో ఎక్కువ ఉంటాయి కాబట్టి అప్పుడప్పుడు చెకప్ చేయించుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ మహిళలకి సూచించారు..అనంతరం ఇంచార్జి కలెక్టర్ గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్న పిల్లలకి అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు.. అక్కడే ఏర్పాటు చేసిన అంగన్వాడి స్టాల్ ను పరిశీలించారు.. స్క్రీనింగ్ పరీక్షలకు సంబంధించిన వాటిని బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలను ఇంచార్జి కలెక్టర్ ప్రారంభించారు..కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారులు రామనాథం, డా.నరేష్,ఐసిడిఎస్ పిడి విజయ, డి ఎం హెచ్ ఓ డా. శాంతి కళా, డి సి హెచ్ ఎస్ డా.జాఫ్రుల్లా, డి ఐ ఓ డా.నాగప్రసాద్, కార్పొరేటర్ పద్మలత, తదితరులు పాల్గొన్నారు..

## మండలానికి పలు అభివృద్ధి కార్యక్రమలకు నిధులు మంజూరు

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పలు గ్రామాలలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరైనట్లు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు వచ్చిన మంత్రి లక్ష్మణ్ కుమార్ అభివృద్ధి పనులకు మంజూరైన వివరాలను బుధవారం విలేకరులకు వెల్లడించారు. అంతకుముందు కొన్ని నెలల క్రితం ప్రమాదవశాత్తు లారీ పైనుంచి పడి హమాలీ మేడవేని రాజేశం మృతిచెందగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా మంజూరైన రూ.1 లక్ష చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ చదును చేయడానికి రూ.28 లక్షలు, అదనపు షెడ్డు నిర్మాణానికి రూ.1 కోటి 40 లక్షలు నిధులు మంజూరు అయినట్లు ఆయన వివరించారు. ధర్మారం మండల కేంద్రంలోని తెనుగువాడ నుంచి ఎండపల్లి క్రాస్ రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల 20 లక్షల నిధులు పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ ద్వారా మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా డి ఎం ఎఫ్ టి గ్రాంట్ ద్వారా నంది మేడారంలోని మహిళా సంఘం భవన నిర్మాణానికి రూ. 10 లక్షలు, ధర్మారంలో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు, ధర్మారంలో యాదవ సంఘం భవనం ప్రహరి గోడ నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. పద్మశాలి కమ్యూనిటీ భవనం, మండల యాదవ సంఘం భవనం, మున్నూరు కాపు సంఘ భవనం, నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ భవనం నిర్మాణాలకు ఒక్కోదానికి రూ.5 లక్షల చొప్పున, అదేవిధంగా చామనపల్లిలో మల్లికార్జున స్వామి గుడి కి సిసి రోడ్డు నిర్మాణం, రచ్చపల్లిలో పద్మశాలి సంఘ భవనం, మల్లాపూర్ లో మున్నూరు కాపు సంఘ భవనం, నరసింహులపల్లిలో యాదవ సంఘం భవనం, దొంగతుర్తి లో మాదిగ కమ్యూనిటీ భవనం, మున్నూరు కాపు సంఘ భవనం, పత్తిపాక లో ఎస్సీ కమ్యూనిటీ భవనం, అబ్బాపూర్ లో యాదవ్ కమ్యూనిటీ భవన నిర్మాణాలకు ఒక్కో దానికి రూ.5లక్షలు చొప్పున మంజూరయ్యాయన్నారు. ఖిలావనపర్తి లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడికి అనుబంధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.15 లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు ఆయన వివరించారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ లావుడియా రూప్ల నాయక్, వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, డైరెక్టర్లు, మార్కెట్ కార్యదర్శి సరోజ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధుల తో నూతన బోరు

### బీజేపీ తోనే సమస్యలు పరిష్కారం

### యాలాల మాజీ ఎంపిపి బాలేశ్వర్ గుప్తా



**యాలాల సెప్టెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రజల సమస్యల పరిష్కారం బిజెపి పార్టీ తోనే సాధ్యం అవుతుందని యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజలు నీటి కష్టాలతో ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో బాలేశ్వరం గుప్తా ప్రత్యేక చొరవ తీసుకొని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి నిధులతో నూతన బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో యాలాల మండల కేంద్రంలో ఇటువంటి సమస్య వచ్చేది కాదని గుర్తు చేశారు. ఏ సమస్య ఉన్న పరిష్కరించే దిశగా కృషి చేశామని పేర్కొన్నారు. ఇప్పుడు కూడా నీటి సమస్యతో ఇబ్బంది పడుతుంటే దానికి పరిష్కారం బిజెపితోనే సాధ్యమైంది అని అన్నారు. నీటి తో ప్రజలకు ఇబ్బంది కాకుండా బోరు వేయించడం జరిగిందనీ తెలిపారు. అలాగే దేశ అభివృద్ధి బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోనే సాధ్యం అని అన్నారు. ఆయన జన్మదిన సందర్భంగా వారం రోజులపాటు గ్రామాలలో జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలోయాలాల మండల పార్టీ అధ్యక్షులు శివ కుమార్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సాయిరెడ్డి, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రామ్యా నాయక్, అశోక్, గొల్ల రాములు బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

